# శ్రావణమాసములో ప్రతీ సోమవారం సాయిబాబాకు ఇచ్చే

# ధూప్ ఆరతి(శంకరహారతి) ప్రత్యేకతలు

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



మహారాష్ట్ర, కర్ణాటక లోని కొన్ని ప్రదేశాలలో ప్రతీ సంవత్సరం శ్రావణమాసములో దైవ సన్నిధానములలో విశేషపూజలు, ప్రత్యేక సామూహిక అధ్యాత్మిక గ్రంథ పారాయణాలు మరియు వివిధ అధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం మనము చూడవచ్చు. షిరిడీలో సాయిబాబా సంస్థాస్ వారు, ఈ శ్రావణ మాసములోనే విశేష సంఖ్యలో భక్తులచే సామూహిక శ్రీ సాయిసచ్చరిత్ర సప్తాహ పారాయణము నిర్వహించడం జరుగుతుంది.

అంతేగాక ఈ శ్రావణమాసములో ప్రతీ సోమవారం సాయిబాబాకు ఇచ్చే ధూప్ ఆరతిలో, మొదటి హారతి పాట అయిన " ఆరతి సాయిబాబా, సౌఖ్య దాత రా జీవా '' అన్న గీతం తరువాత,

" షిర్డీ మాఝే పండరీపుర," పాటకు ముందు శివ భగవానుని ఆరతి గీతం ఆలపిస్తారు.

ఆ రోజు ఇచ్చే ధూప్ ఆరతికి కొన్ని ప్రత్యేకతలు ఉన్నది.

బాబా వారికి ఒక వత్తుతో హారతి ఇవ్వకుండా అయిదు వత్తులతో పంచ ఆరతి ఇస్తారు.

ఆరతికి ముందే సాయికి నైవేద్యం సమర్పించుతారు.

( మామూలుగా ధూప్ ఆరతి తరువాత నైవేద్య సమర్పణ ఉంటుంది )

బాబావారి సమాధి ముందు శివుని ఫొటో పెట్టి, బాబా వారి విగ్రహానికి, సమాధిపై మారేడు దళముల, రుద్రాక్ష మాలలు వేస్తారు. .

శ్రావణ మాసం, ప్రతి సోమవారం అన్ని ఆరతులకు సాయినాథుని వారిని శ్వేత వస్త్రాలతో ( తెల్లని ) అలంకరిస్తారు.

శ్రావణ సోమవారం ధూప్ ఆరతి సాయంత్రం 6 గంటలకు ఇస్తారు

( శ్రావణ మాసంలో ధూప్ ఆరతి 7 గంటలకు )

శ్రావణమాసంలో సోమవారము ధూప్ ఆరతిలో ఆలపించే శివ భగవానుని ఆరతి గీతం క్రింద ఇవ్వబడినది.

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కూడా ధూప్ ఆరతిలో శివుని ఆరతి పాట పాడుతారు.

ఇది హారతి సాయిబాబా లో "ఇచ్ఛిత దీనచాతక " తరువాత " శిరిడి మాఝె పండరీపుర " ముందర పాడుతారు.

లవధవతీ విక్రాళా బ్రహ్మాండీ మాళా ; విషే కంఠ కాళా త్రినేత్రి జ్వాళా
లావణ్య సుందర మస్తకీ భాళా
తేథునియా జళ నిర్మళ వాహే ఝుళ ఝుళా
జయదేవ జయదేవ జయ శివశంకరా ,
స్వామిశంకరా ఆరతీ ఓవాళు భవతీ ఓవాళు తుజ
కర్పూరగౌరా
కర్పూరగౌరా భోళా నయనీ విశాళా, అర్ధాంగీ పార్వతీ సుమనాంచ్యా మాళా
విభూతీచే ఉధళణ శివకంఠ నీళా ఐసా శంకర శోభే ఉమా వేల్హాళా
జయదేవ జయదేవ జయ శివశంకరా,

స్వామిశంకరా  ఆరతీ  ఓవాళు భవతీ ఓవాళు తుజ

కర్పూరగౌరా

దేవీ దైత్యీ సాగరమంధన పైం కేరే, త్యమాజీ అవచిత్ హోళా హళ ఉఠీలే

తే త్వా అసురఫణే ప్రాశన్ కేలే నీలకంఠ నామ ప్రసిద్ధ  ఝూలే

జయదేవ జయదేవ జయశివశంకరా,

స్వామిశంకరా  ఆరతీ ఓవాళు భవతీ ఓవాళు తుజ

కర్పూరగౌరా

వ్యాఘ్రంబర ఫణివరధర సుందర మదనారీ

పంచానన మనమోహన మునిజన సుఖకారీ

శతకోటిచే బీజ వాచే ఉచ్ఛారీ, రఘుకులతిలక రామదాసి అంతరీ

జయదేవ జయదేవ జయశివశంకర,

స్వామిశంకర ఆరతీ ఓవాళు భవతీ ఓవాళూ తుజ కర్పూరగౌరా

జయదేవ జయదేవ

మరాఠి భాషలో శివుని కిచ్చే హారతికి తెలుగులో అర్థాన్ని, భావాన్ని సాయి గురుబంధువులందరికీ

అందచేసే కొంత ప్రయత్నమే ఇది

ఇందులో దోషాలు కనిపిస్తే మన్నించండి.

**మొదటి చరణం -లవదవతి విక్రాల ...**

భావం .

రుద్రరూపము కలిగి, తాండవ నృత్యముచేయుచు అతి భయంకర స్వరూపముతో భక్తులకు దర్శనమిచ్చుచున్నాడు.

హాలాహలమనే భయంకర విషాన్ని మింగుటచే

నీలిరంగు కంఠం కలిగినవాడైనాడు.

శిరస్సు ఫాలభాగమున మూడవ నేత్రము కలగుటచే త్రినేత్రుడైనాడు. శిరస్సున జటాజూటములచే, పావన గంగను ఆ జడలనందు కలవాడు.

అతి సుందరవదనము కలవాడు ఆ శివుఁడు ఆ పరమాత్మ ఉగ్రరూపము ధరించిననూ లోక కళ్యాణం కొరకు భూమండలం నాశనం కాలేదు.

జయము జయము శ్రీ శంకరా! కర్పూర గౌరా !

(కర్పూరమువలె తెల్లని ముఖచాయ కలవాఁడు )

నీకు హారతి సమర్పిస్తున్నాము.

కర్పూర గౌరా భోళా నయన విశాలా ...భావం.

లవదవతి విక్రాల ...శివహారతి. రెండవ చరణం

భావము.

ధవళ వర్ణము కలిగి, మవిశాలనేత్రాలు కలిగిన సుందరరూపుడు, పార్వతిమాతకు తన శరీరములో అర్ధభాగమిచ్చి అర్ధనారీశ్వరుడైనాడు

భక్తులచే సుగంధ పరిమళ పుష్పహారములచే ఆరాధింపబడు చున్నవాడైనడు.

శరీరమంతా పవిత్ర విభూతి ధారణ చేయువాడు. లీలా విలాస స్వరూపుఁడు.

నీలి రంగు కంఠము కలిగినవాడు

ఉమాదేవికి ప్రియసఖుడు అయిన శంకరునికి

జయదేవ జయదేవ జయశ్రీశంకరా !

ఓ కర్పూరగౌరా ! ఇవే మీకు మా హారతులు.

## మూడవ చరణం ...

దేవతలు రాక్షసులు సాగర మధనం గావించు సమయమున, ఈ సృష్టి యావత్తు నాశనం చేయగల భయంకర విషపూరితమైన హాలాహలం సృష్టిలోగల సకల ప్రాణులయందు కల ప్రేమతో, సంతోషముతో తాను స్వీకరించి కాపాడెను.

వేరెవరూ  నీలి వర్ణం గల  ఆ హాలాహలమును మింగుటకు సాధ్యం కాలేదు. ఆ విధముగా శంకరుడు నీలికంఠుడైనాడు.

జయదేవ జయదేవ

జయ శ్రీశంకరా ! ఓ కర్పూరగౌరా ! ఇవే నీకు

మా హారతులు.

## నాల్గవ చరణం ...భావం.

పులి చర్మమును ధరించినవాడు. అనేక విశేషములు కలిగిన, వాసుకి అనే సర్పమును తన కంఠమున  ధరించినవాడు, మన్మధ సంహారం గావించినవాడు, అయిదు ముఖములు కలిగి సుందరరూపముతో తనను ధ్యానించే, ముని జనులకు శాంతి ప్రసాదించువాడు, అసంఖ్యాక

బీజాక్షరములతో నిండిన, రఘువంశంలో జన్మించిన రామా -రామదాసా అను నామమును స్మరించువాడైన శంకరుణ్ణి ఇంతకన్నా ఎంతని, ఏమని, వర్ణించగలను, ఎంతని స్తోత్రం చేయగలను ?

జయదేవ జయదేవ

జయ శ్రీశంకరా ! ఓ కర్పూర గౌరా ! నీకు ఇవే మా హారతులు.

యే మనుష్యః మాం ఆశ్రతః!

తాన్ సర్వేస్యః కర్మ వినాశనః లభై!!

